తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 125
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
బుధవారం, 22-11-2023

మరో ప్రపంచం,
మరో ప్రపంచం,
మరో ప్రపంచం
పిలిచింది!
పదండి ముందుకు,
పదండి త్రోసుకు!
పోదాం, పోదాం పైపైకి!



...శ్రీశ్రీ

## జయభేరి అక్షర తూటా




గప్పుడు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చినాయా...!
ఇప్పుడు అందరికీ డబల్ బెడ్ రూములు వచ్చినయా!?

కాంగ్రెస్లో పేదలే ఎక్కువగా ఉంటరు కాబట్టి
పేదల పార్టీ అయింది..
టిఆర్ఎస్ లో దొరల ఎక్కువగా ఉన్నరు కాబట్టి
దొరల పార్టీ అవుతుంది...

మరి ఇప్పుడు మనకు ఏ పార్టీ కావాలో
మీరే ఒకసారి ఆలోచించండి...

దొరల పార్టీ వద్దు, పేదలుగా మార్చే పార్టి వద్దు...
ప్రజల పార్టీ రావాలని కోరుకుంటున్నరు జనాలు..

దొంగ ఎవడంటే నువ్వు కాదు కాదు
నువ్వే అనుకుంటున్నరు ఎలక్షన్ల..

మీరిచ్చే బిక్షం ఎవడికి కావాలి రా బై...!?
మేమే మీకు ఉద్యోగాలు ఇస్తాం అంటుంద్రు ప్రజలు...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889



2 లో

# కేసీఆర్ హయంలో రైతుల ఆత్మహత్యలు

### టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

# ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు సచ్చేది లేదు

### మధిర నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్



జయభేరి, మధిర, నవంబర్ 21

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు సచ్చేది లేదు.. ఆ పార్టీకి 20 సీట్లే వస్తాయని ముఖ్య మంత్రి కేసీఆర్ అన్నారు. మధిర నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్రాజ్కు మద్దతుగా ప్రసంగించారు.ఇవాళ కాంగ్రెసోళ్లు కొత్త డ్రామా మొదలు పెట్టింద్రు. కాంగ్రెస్లో ఇవాళ డజన్ మంది ముఖ్యమంత్రులు ఉన్నారు. వాడు గెలిచేది లేదు సచ్చేది లేదు. గ్యారెంటీగా చెబుతున్నా.. మళ్ల గదే 20 సీట్లు. 20 లోపే ఇంకా. ఇవాళ మిగతా 2 లో

'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్ ... 2 లో





ఈవీఎంల మాయా జాలం 2 లో




రెండెంకల నుంచి సున్నా 5 లో



ప్రభాత జయభేరి
jayabheridaily.com

మొదటిపేజీ తరువాయి

## కేసీఆర్ హయంలో రైతుల ఆత్మహత్యలు



చిన్నారెడ్డి నాకు పెద్దన్నలాంటి వారు... ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలి. తెలంగాణ లో వనపర్తికి ఒక ప్రాముఖ్యత ఉంది. 1952లో సురవరం ప్రతాప్ రెడ్డి వనపర్తి నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 1959లో ఆనాటి ప్రధాని నెహ్రూ ఈ ప్రాంతంలో పాలిటెక్నిక్ కాలేజి ప్రారంభించారు. నేను చదువుకుంది వనపర్తిలోనే.. నాకు ఈ ప్రాంతంతో ఎంతో అనుబంధం ఉందని టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. నాడు ఉద్యమ సమయంలో ఏముండే... ఇప్పుడు వందలాది ఎకరాలు వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి ? కేసీఆర్, కేటీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌసులు కట్టుకుంటే వారి శిష్యుడు నిరంజన్ రెడ్డి వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకుండు. అభివృద్ధిలో ముందుండాల్సిన వనపర్తికి నిరంజన్ రెడ్డి చెడ్డపేరు తెచ్చారని ఆరోపించారు,. వనపర్తి ఎమ్మెల్యే అంటే అత్యంత అవినీతిపరుడనే ముద్ర పడింది. నిరంజన్ రెడ్డి గుడి మాన్యాలనూ మింగిండు అని రాష్ట్రమంతా కోడై కూస్తోంది. ఇక అభివృద్ధి కోసం ఎవరి దగ్గరో చేతులు చాచడం కాదు.. మన అభివృద్ధి.. మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది. వనపర్తికి పరిశ్రమలు రావాలంటే ఇక్కడ కాంగ్రెస్ గెలవాలి. పాలమూరు జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా తీసుకునేలా మీరు నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెస్ ఏం చేసిందని కేసీఆర్ అంటుండు. చింతమడకకు రోడ్డు వేసింది... సిద్దిపేటలో కేసీఆర్ చదువుకున్న డిగ్రీ కాలేజి కట్టింది కాంగ్రెస్. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ కుటుంబం నాంపల్లి దర్గా దగ్గర అడుక్కునేది. తెలంగాణ వస్తే రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు ఉండవు అనుకున్నాం. తెలంగాణ వస్తే సింగరేణి, విద్యుత్ కార్మికులు తమ బతుకులు బాగుపడతాయని కలలు కన్నారు. దళితులు, గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కేసీఆర్ కుటుంబం... పార్టీ నేతల కలలు మాత్రమే నెరవేరాయని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్, సంతోష్, కవిత కలలు నెరవేరాయి తప్ప ప్రజలకు ఒరిగిందేం లేదు. కేసీఆర్ అవినీతి వల్లే మేడిగడ్డ కుంగింది. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్షకోట్లు దోచుకుండు. పదేళ్లు కేసీఆర్ దండుపాళ్యం ముఠా రాష్ట్రాన్ని దోచుకుంది. పదేళ్లు కేసీఆర్ కు అవకాశం ఇచ్చారు... ఒక్క అవకాశం కాంగ్రెస్ కు ఇవ్వండి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుంది. మంత్రి నిరంజన్ రెడ్డిపై ఫైర్ పంచె కట్టుకుని నిరంజన్ రెడ్డి తనకు తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అనుకుంటుండు.. లాల్చీ వేసుకున్న ప్రతీ వాడు లాల్ బహదూర్ శాస్త్రి కాదు.. పంచె కట్టిన ప్రతీవాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాదు.. 2018 నుంచి 2021 వరకు 83వేల మందికి రైతుబీమా ఇచ్చామని నిరంజన్ రెడ్డి ప్రకటించారు. మూడేళ్లలో 83వేల మంది రైతులను పొట్టన పెట్టుకున్న నరహంత ప్రభుత్వం బీఆరెస్ ప్రభుత్వం. తెలంగాణ వచ్చాక అధికారిక లెక్కల ప్రకారం 91వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనికి బాధ్యులు ఈ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్...కేసీఆర్ కాదా? రైతు ఆత్మహత్యలను ఆపేందుకే కాంగ్రెస్ రైతు భరోసా పథకం ప్రకటించిందని అయన అన్నారు.

### ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ..

మధిర పర్యటనతో 70 నియోజకవర్గంలో మాట్లాడుతున్నా. నేను ఇంకా 30 నియోజకవర్గాలు వెళ్లాల్సి ఉంది. అయింతా 30 పోతే ఇంకా ఊడ్సుకపోతది కాంగ్రెస్. నేను ఎట్లెట్ల పోతనో.. అట్ల ఊడ్సుకోని పోతున్నది కాంగ్రెస్. ఏం లేదు అంత వట్టిదే డంబాచారం. చాలా బ్రహ్మాండంగా పాత మెజార్టీ కంటే రెండు సీట్లు పెంచుకొని బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుంది. అందులో మీకు ఎలాంటి అనుమానం అవసరం లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.మీరు కమల్ రాజ్ను గెలిపిస్తే లాభం జరగుదది కానీ.. ఈ భట్టి విక్రమార్కతో వచ్చేది ఏంది పోయేది ఏంది..? వట్టిగనే మిమ్మల్ని మాయమశ్చీంద్ర చేసి, నాకు ముఖ్యమంత్రి అని చెబుతుండు. ఆ పార్టీ గెలిస్తే కదా ముఖ్యమంత్రి. అదంతా అయ్యే పనికాదు. దళితవర్గం ఒక్క ఓటు కూడా భట్టి విక్రమార్కకు వేయొద్దు. ఈ పట్టి లేని భట్టి విక్రమార్కకు ఓటేస్తే మీకు వచ్చేది ఏంది..? పట్టులేనటువంటి, పట్టించుకోనటువంటి భట్టి విక్రమార్క మనకు చేసేది ఏంది..? ఆయన నియోజకవర్గానికే ఆరు నెలలకు ఒకసారి వస్తడు. చుట్టపు చూపులా వచ్చే మనిషి. అంతే కదా..? అని కేసీఆర్ పేర్కొన్నారు.



## కాంగ్రెస్ నమ్మితే కర్ణాటక పరిస్థితే

జయభేరి, నాగర్ కర్నూల్

కాంగ్రెస్ నమ్మితే కర్ణాటక పరిస్థితే. కర్ణాటక పరిస్థితే వస్తుందని లింగాల మండల మాజీ జెడ్పీటీసీ మకాం తిరుపతయ్య, జిల్లా బి అర్ ఎస్ నాయకులు కే టీ తిరుపతయ్య అన్నారు.మంగళవారం లింగాల మండల పరిధిలోని దారారం లో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరం గా చేపట్టారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు కరెంట్ ఇస్తుంటే, కాంగ్రెస్ పార్టీ 3 గంటలు కరెంట్ రైతులకు సరిపోతుందని అన్నడం పై ప్రశ్నిచారు. తెలంగాణా రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ఏంతో పోరాటం చేసి తెలంగాణా రాష్ట్ర సాధించుకున్న అనంతరం మహబూబ్నగర్ జిల్లాలో కలిసి ఉన్నా నాగర్ కర్నూల్ ను సపరేటు చేసి జిల్లా ఏర్పాటు కు కృషి చేశారని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు రైతులకు అదిస్తున్న ఘనత సీఎం కెసిఆర్ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మరదని ప్రజలకూ పిలుపునిచరూ. ఎడారిలా ఉన్నా అచ్చంపేట ను అభివృద్ధి పథం లో ముందుకు తిస్కొచిన మన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అని గుర్తు చేశారు.కళ్యాణలక్ష్మి పథకం తెలంగాణ రాష్ట్రం లోని నిరుపేద (దళిత, గిరిజన, బీసీ, ఓబీసీ కులాలకు చెందిన) యువతుల వివాహాల కోసం రూ. 1,00,116 చొప్పున ఆర్థిక సాయం అందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014, అక్టోబర్ 2న ప్రవేశపెట్టిన పథకం. అందరికి వర్తించేలా చేశారు. రైతు బంధు 10 వేల నుంచి 16 వేల కు పెచుతున్నట్లు తెలిపారు. రైతు బీమా 5 లక్షలు, అమ్మ ఒడి పథకం ద్వారా ఆసుపత్రిలో ప్రసవం జరుగుతే 15 వేల తో పాటు కెసిఆర్ కిట్టు అందజేయడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు. పెన్షన్ 2016 నుంచి 5016 లకు పెంచేందుకు బీ ఆర్ ఎస్ మేనిఫెస్టో లో పెట్టారని. ప్రతి ఒక్కరు కూడా బీ ఆర్ ఎస్ కార్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి, సర్పంచ్ ఎల్ కవిత శ్రీను నాయక్.,శ్రీను.యది రెడ్డి. జైపాల్ రెడ్డి.విజేయం శ్రీను. నాగయ్య. బ్రష్ యూత్ లీడర్స్ తది తరులు ఉన్నారు

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# ఈసారి ఎన్నికలలో ఈవీఎంల మాయాజాలం ఉండబోతుందా..!?

**2018 తెలంగాణ సాధారణ ఎన్నికల్లో ఈవీఎంల పనితీరు మనందరికీ తెలిసిందే.. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు తీరా కౌంటింగ్ ముగిసే లోపున ఈవీఎంలు పనిచేయక ఒక్కసారిగా గెలుపోవటములను తారుమారు చేసినాయి.. అయితే ఇప్పుడు కూడా 2020 3 ఎన్నికల్లో ఈవీఎంల చేతివటం అధికార ప్రభుత్వానికి కలిసొచ్చేనా అన్న అనుమానం వస్తున్న నేపథ్యంలో 'జయభేరి' కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ విశ్లేషణ...**



జయభేరి, హైదరాబాద్ :

రాష్ట్రం ఏర్పాటు చేసుకున్న తర్వాత తెలంగాణ రాష్ట్రంలో రెండు గఫాలుగా జరిగిన సార్వత్రిక ఎలక్షన్లో టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. అయితే ఈ విజయం వెనక ఈవీఎంల హస్తం కూడా ఉందని గతంలో ఆయా నియోజకవర్గాలలో ఉన్న ఎమ్మెల్యేల గెలుపు ఓటములను శాసించగలిగింది ఈవీఎంలే అంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు గగ్గోలుపెట్టిన కోర్టులలో కేసులు వేసిన అది ఇంతవరకు ఎటు తేలక పోవడంతో ఈసారి నేతల దృష్టి పూర్తిగా ఈవీఎంలపైనే పడింది. ఇక ఇదే కోవలో 2018 ఎలక్షన్లో తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్ కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్ల మధ్య జరిగిన పోటీలో సాయంత్రం వరకు అద్దంకి దయాకర్ లీడ్ పొజిషన్లో ఉన్న అతను తీరా కౌంటింగ్ ముగిసే సమయంలో ఈవీఎంలు పనిచేయక గెలుపు గాదరి కిషోర్దే అంటూ ఎన్నికల అధికారులు తెలపడం దీనిపై అద్దంకి దయాకర్ కోర్టులో పిటిషన్ వేయడం అది ఇంతవరకు ఎటు తేల్చుకోలేక వాయిదాలు పడుతుండడం జరిగింది. ఇదే విషయంపై కాంగ్రెస్ శ్రేణులు ఈవీఎంల పై దృష్టి పెడుతున్నారు..

**ప్రచారం హోరు ఒకవైపు సాగుతుండగానే అధికార ప్రభుత్వం ఈవీఎంల మీద దృష్టి పెట్టి ఎలాగైనా మూడవసారి అధికారం చేజిక్కించుకోవాలంటే సామదాన భేద దండోపాయాలు చేయాలనే ఉద్దేశంతోటే ఈసారి ఈవీఎంలను తన ఆధీనంలోనికి తెచ్చుకునేలా ప్రయత్నం చేస్తుందని విశ్వసనీయ వర్గాల సమాచారం.. అసలే ముక్కోనపు దాడి రాజకీయ పోటీలో కాంగ్రెస్, బీ ఆర్ఎస్, బీఎస్పీ మిగతా వామపక్ష పార్టీలు శాసనసభ ఎలక్షన్ లో ఎలాగైనా తెలంగాణ రాష్ట్రంలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీతో జత కడుతున్నప్పటికీ ఒంటరిగానే పోటీ చేసే అధికార పార్టీ విజయ సంకేతనాన్ని గట్టిగా వినిపిస్తోంది. సుమారు 60 నుంచి 80 సీట్లు మేము సాధించుకుంటామని అధికార పార్టీ చెబుతున్నప్పటికీ అంత సీన్ లేదు అనే విషయం వారికి కూడా తెలుసు. ఎందుకంటే సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరిన విద్య ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ నిరుద్యోగ యువత ఇప్పటికే రాజకీయంగా దాడి చేసేందుకు ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుగా పోటీ చేశారు. ఆసరా పథకం ద్వారా లబ్ధి పొందిన వయసు మళ్ళిన వారే అధికార పార్టీకి ఓటు వేసే నేపథ్యంలో కాస్తు కూస్తూ రైతులు కూడా అధికార పార్టీకి ఓటు వేసే ఆలోచనలో పడ్డారు..**

దీంతోగెలుపు సాధ్యమైతుంది అని అనుకుంటే పొరపాటే ఎందుకంటే తెలంగాణలో ఈసారి మహిళలకు ఓట్లు ఎక్కువగా రావడం నిరుద్యోగ యువత తమ తమ కుటుంబాల్లో ఉన్న తల్లిదండ్రులను ఓటు మాన్పించేలా చేస్తుండడం ఇప్పటికే చకచగా జరిగిపోతుంది. తాజాగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు కొంతమంది సంఘాలుగా ఏర్పడి ఆయా నియోజకవర్గాలలో అధికార ప్రభుత్వానికి ఓటు వేయొద్దు అంటూ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో అధికార పార్టీకి ఓటమి బెంగ పట్టుకుంది.

**ఈ నేపథ్యంలో ఎలాగైనా మూడవసారి గెలవాలి అంటే దారులన్నీ మూసుకుపోయిన నేపథ్యంలో ఈవీఎంల పైన దృష్టి పెడితే విజయం ఈజీగా అవుతుందనే ఆలోచనలో పడ్డట్టు తెలుస్తోంది... అందుకే ఇతర దేశాల నుండి ఒక సాఫ్ట్వేర్ను తెచ్చుకొని దాని ద్వారా ఈవీఎంలలో ప్రజలు దేనికి ఓటు వేసిన అది తమ గుర్తుకే పడేలాగా చేసుకునేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణలు వినబడుతున్నాయి.. ఇదే గనక జరిగితే ప్రజాస్వామ్యానికి అర్థంపర్థం ఉండదనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం... అసలే అధికార పార్టీకి ఆయా నియోజకవర్గాలలో ఉన్న తీవ్రమైన వ్యతిరేకతలు ఎమ్మెల్యేలపై ఉన్న విముఖత స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో కోట్లకు కోట్లు గుమ్మరించైనా సరే ఓట్లు దండుకోవాలి అనే ఆలోచనలో అధికార ప్రభుత్వం ఇప్పటికే అనేక నియోజకవర్గాలలో డబ్బులు పంచుతూ తృటిలో తప్పించుకొని పోయే సందర్భాలు అనేకం కనిపిస్తున్నాయి... అంటే ఈసారి 2023 ఎలక్షన్ లో పూర్తిగా మార్పు తెలంగాణలో జరగాలి అనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు దూసుకు వస్తున్న అసలు కథ ఈవీఎంల దగ్గరే ఉందనే సంగతి మర్చిపోతున్నారు.. ఈవీఎంలను తమ ఆధీనంలో పెట్టుకోవాలని అధికార ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయని వినికిడితో ప్రతిపక్ష పార్టీలు ఆలోచనలో పడి వాటి సంగతిని చూడాలంటూ చెబుతున్న ప్రచారంలో పడి ఈ విషయాన్ని మరిచిపోతున్నారు... ఇదే గనక నిజమైతే ఈ ఆరోపణలే సత్యమైతే మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకమానదు..**

ఈవీఎంల మాయజాలంతో ప్రజాస్వామ్యానికి చెంపపెట్టుగా మారుతున్న నేటి రాష్ట్ర రాజకీయాలు దేశ రాజకీయాల్లో అసలు ఈవీఎంల వాడకాన్ని నియంత్రించాలంటూ సాధారణ ఓటర్లు తమ అభిప్రాయాన్ని వెలబుచ్చుతున్నారు.. పేపర్ మీద తమకు నచ్చిన గుర్తు దగ్గర ఓటు వేసి డబ్బాలో వేసే పాత విధానమే మంచిగా ఉందని ఎలక్ట్రానిక్ మిషన్ తో నడిచే ఈ ఏవీఎంలతో మా ఓట్లు కూడా పోయే ప్రమాదం ఉందని నిజాయితీగా ఓటు వేసే ఓటర్లు అభిప్రాయాన్ని చెబుతున్నారు... ఇప్పటికైనా అధికార ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలు చేసే పనితీరును ప్రధాన ఎన్నికల కమిషనర్ పరిశీలిస్తాడా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తే....

**సమాజంలో ప్రజల నుంచి భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి.. అసలు ఎలక్షన్ కమిషన్ సరిగ్గా పని చేస్తే కాంగ్రెస్ నాయకులలో దొరికే డబ్బులు మరి అధికార పార్టీ నేతల దగ్గర ఎందుకు దొరకడం లేదని బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు... అంతేకాదు ఎలక్షన్ కమిషన్ మీద ప్రజలకు అసలు నమ్మకం లేదని కరాకండిగా చెబుతున్నారు.. ఇంకొక అడుగు ముందుకేస్తూ ఎన్నికల కమిషన్ కేవలం అధికార పార్టీకే వత్తాసు పలుకుతుంది అంటూ ఆరోపణలు కూడా ప్రజలు చేస్తున్నారు... ఇదే కనుక నిజమైతే కచ్చితంగా మూడవసారి కూడా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. ఈవీఎంల పనితీరుపై అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చి వాటిని పరీక్షించి ఎన్నికల సమయంలో పెట్టకపోతే కచ్చితంగా వీటిపై రగడ జరిగే అవకాశం కనిపిస్తోంది... ఒక్కమాటలో చెప్పాలంటే ఈవీఎంల కారణంతో ఎన్నికలు వాయిదా పడ్డ అనుమానం లేదు... ఈవీఎంలతో ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రశ్నార్థకం చేస్తుందని ఈవీఎంల కారణంగానే అసలైన నాయకులు లీడర్లుగా శాసనసభలో అడుగు పెట్టే అవకాశాన్ని కోల్పోతున్నారని మాజీ రాజకీయ నాయకులు అభిప్రాయపడుతున్నారు...**

ఏదేమైనా ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైన ప్రతిపక్షాలైన ఎన్నికల సమయంలో అందరూ సమానంగా ఆలోచించి నిజాయితీగా నిబద్ధతతో అంకితభావంతో ఐకమత్యంతో ఎన్నికలను నిర్వహించుకోవాలి... ఈవీఎంల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించి ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకొని నిష్పక్షపాతంగా ఎన్నికలు జరపాలి.... ఈసారి ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగకపోతే ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డ అతిశక్తి కాదు...



...కడారి శ్రీనివాస్
రాజకీయ విశ్లేషకులు

## మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో గులాబీ జెండా ఎగురవేస్తాం

జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో ప్రచారం చేసిన కౌన్సిలర్ కౌడే మహేష్కురుమ. మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు తరపు నుండి కౌన్సిలర్ కౌడే మహేష్కురుమ పాదయాత్ర చేస్తూ గడప గడపకు, ఇంటింటికి వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వార్డు పరిధిలోని గొల్ల బస్తీ, వంజరి బస్తీ, కురుమ బస్తీ, ముస్లిం బస్తీ, స్టేషన్ రోడ్డు, రైతు బజార్, మటన్ మార్కెట్ పలు గల్లీలల్లో ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని తెలియచేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు. పాదయాత్ర చేస్తూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేసిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. సీఎం కేసీఆర్ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలు మరిచిపోలేదని, ఎవరింటికి వెళ్లిన ఆసరా పెన్షన్, కల్యాణ లక్ష్మీ వంటి వాటి గురించే మాట్లాడుతున్నారని అన్నారు. తనతో పాటు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు, మహిళలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. మనందరం బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి చామకూర మల్లారెడ్డి కి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్, మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఒగ్గు శంకర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ బి సి సెల్ ప్రధాన కార్యదర్శి కౌడే వెంకటేష్ కురుమ, 23వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కౌడే శ్రీశైలం కురుమ, 23వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉద్దెమర్రి రాజు ముదిరాజ్, మొలంగిరి విజయ్ కుమార్ చారి, పెంజర్ల సాయి యాదవ్, పవన్ కుమార్, కుశ్వంత్ సింగ్, శేఖర్ రెడ్డి, ధృవరాజ్ ముదిరాజ్, శివ, బబ్లూ, కౌడే సాయి, చింటు, నాగరాజు, సుప్రీత్, అజయ్, అర్షద్, సాయి, అమీర్, అఖిల్, అన్ను, ఆనంద్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# గెలుపు గజరాజుదే..



**జయభేరి, సూర్యపేట :**

తెలంగాణ సార్వత్రిక ఎన్నికలు జరిగే సమయం ఆసన్నమవుతుండడంతో ఆయా రాజకీయ పార్టీలు ప్రచారం జోరుగా ఊపొందుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సూర్యపేట నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించడానికి ఆ పార్టీ అధ్యక్షురాలు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి మాయావతి తన ప్రచారానికి సూర్యాపేటను వేదిక వేయించుకుంది... ఈ సందర్భంగా సూర్యపేట శాసనసభకు నామినేషన్ దాఖలు చేసిన వట్టి జానయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని రేపు సూర్యాపేటలో భారీ బహిరంగ సభకు పిలుపునిచ్చింది.. ఈ సందర్భంలో బహుజన వాదులు భారీ ఎత్తున ఈ సభకు రానున్నారు... ఇవాళ సూర్యపేట లో సీఎం కేసీఆర్ బహిరంగ సభకు చాలా కొద్దిమంది వచ్చిన స్టేజి ముందర తన అనుచరులతో చప్పట్లు కొట్టించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి చెందుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.. సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్పీ పార్టీ నుంచి వద్దే జానయ్య తన భవిష్యత్తును నిర్ణయించుకునే క్రమంలో సాక్షాత్త ముఖ్యమంత్రి మాయావతి రావడంతో బిఎస్పి శ్రేణులు బహుజన వాదులు సబండ వర్గాలు సబండ కులాలు ఏకమై సభను విజయవంతం చేసేలా ప్రయత్నాలు జోరుగా కొనసాగుతున్నాయి... ఈ సందర్భంగా ఒక్కసారి బీఎస్పీ చరిత్రను పరిశీలిస్తే బహుజన వాదానికి పెద్ద పీటవేసే ఉత్తరప్రదేశ్లో రాజకీయ దురంధరులు ఎందరో ఉన్న మాయావతి అఖండ విజయంతో గెలిచి సీఎం పదవిని చేజిక్కించుకుంది.. ఇక అదే వారసత్వంతో రేపు జరగబోయే సూర్యపేట డిఎస్పి మహాసభకు మాయావతి రావడం ఆ పార్టీ శ్రేణులకు మరింత బలాన్ని పెంచేలా చేస్తుంది... ఇలాంటి సందర్భంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వొట్టే జానయ్య పై ఈ మధ్యనే కత్తులతో దాడి చేసిన సంఘటన కూడా ఈ సమావేశంలో మాట్లాడే అవకాశాలు కనిపిస్తున్నాయి... ఇప్పటికే సూర్యాపేటలో ఉన్న బహుజన వాదులు సబండ వర్గాలు ఒట్టే జానయ్య అభిమానులు ఆత్మీయులు కార్యకర్తలు భారీ జన సమీకరణకు పథకాలు రచించారు... ఈ మహాసభలో బీఎస్పీ అధినేత మాయావతి ఒట్టే జానయ్యను గెలిపిస్తే పలు పథకాలను ప్రకటించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది... ఎందుకు ఒట్టే జానయ్యను గెలిపించాలో సూర్యపేట ప్రజలకు అర్థమయ్యేలా చేసే ప్రయత్నాలు భారీగా కొనసాగుతున్నాయి... ఈ సభ విజయవంతం అయితే సూర్యాపేటలో అధికార పార్టీ కూకటి వేళ్ళతో పెకిలించే అవకాశం లేకపోలేదు... ఎందుకంటే మంత్రి జగదీశ్వర్ రెడ్డి అవినీతి భూకబ్జా ఆరోపణలు వీటన్నిటికీ సాక్షాదారంగా ఉన్న ఒట్టే జానయ్య పై ఈ మధ్యనే దాడి జరగడం ఇందుకు నిదర్శనంగా కనిపిస్తోంది... ఇక సీఎం మాయావతి నిర్వహించే ఈ సభలో ఒట్టే జానయ్య కు కలిసి వచ్చే పలు రాజకీయ అంశాలు మాట్లాడే అవకాశం కనిపిస్తున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో తన అభిమానులు రావడానికి సన్నాహాలు చేసుకుంటున్నరు...

...కడారి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్



## బిఎస్పి రాజ్యాధికార బహిరంగ సభను జయప్రదం చేయాలి

**జయభేరి, సూర్యాపేట :**


సూర్యాపేటలో ఏర్పాటుచేసిన నేడు జరిగే బిఎస్పి రాజ్యాధికార బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రముఖ న్యాయవాది బాణాల విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సభ వేదిక ప్రాంగణాన్ని వారు పరిశీలించారు. ఈ సభకు సుమారుగా లక్ష మంది హాజరయ్యే అవకాశం ఉందని అందుకు తగిన ఏర్పాటు చేయాలని అన్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కుమారి మాయావతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని వారితోపాటు రాష్ట్ర బిఎస్పి చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పాటు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. బిఎస్పి సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఒట్టే జానయ్య యాదవ్ గెలుపుకు పార్టీ శ్రేణులు బలమైన కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాంద్ర మల్లయ్య యాదవ్, కిషోర్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుడిగ మల్లేష్ యాదవ్, కుంభం వెంకన్న, బానోతు అము నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తెలంగాణను అంధకారంలోకి నెట్టాలని చూస్తుంది

**జయభేరి, చర్లపల్లి:**

కాంగ్రెస్ పార్టీ, కర్ణాటకలో అవలంభించిన విధానాన్నే, తెలంగాణలో కూడా అమలు చేసి, ఉచిత విద్యుత్ పేరుతో తెలంగాణ ప్రజలను నమ్మించి, అంధకారంలోకి నెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా రాదని ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎద్దేవ చేశారు. ఈ మేరకు చర్లపల్లి డివిజన్ లో, తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని, కేసీఆర్ భరోసా మేనిఫెస్టోను వివరిస్తూ విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో ఉదయం 5:30నిముషాలకు పద్మశాలి టౌన్షిప్ లో మార్నింగ్ వాకర్స్ ని కలిసి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. అనంతరం వైష్ణవి ఎంక్లేవ్ లో బ్యాడ్మింటన్ ప్లేయర్స్ ని కలిసి, తెలంగాణలో స్పోర్ట్స్ కి కేసీఆర్ ఎంత ప్రాధాన్యత ఇచ్చారో తెలియజేసారు. అలాగే అంజనా క్లాసిక్ గేటెడ్ కమ్యూనిటీ వారిని కలిసి కాంగ్రెస్ నాయకులు గృహజ్యోతి పేరుతో 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తామంటూ మాయమాటలు చెప్తున్నారని, వాటిని నమ్మి మోసపోవద్దంటూ వేడుకున్నారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ కొనసాగాలంటే, అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలవాలంటే, కేసీఆర్ గారి నాయకత్వాన్ని గెలిపించాలని, మూడవసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని, అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.



## తెలంగాణని సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశారు

- కేసీఆర్ సర్కార్ అవినీతిపై విచారణ జరిపిస్తాం
- నీళ్లు, నిధులు, నియామకాల.. ఆకాంక్ష నెరవేరలేదు
- మిగులు బడ్జెట్తో ఏర్పడిన తెలంగాణ అప్పల రాష్ట్రం
- కేసీఆర్ హయాంలో 6వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు
- కేంద్ర ప్రభుత్వం పాలసీ వల్ల మంచి కంపెనీలు హైదరాబాద్కి వస్తున్నాయి
- పెట్రోల్ మీద వ్యాట్ వేసింది కేసీఆర్ ప్రభుత్వమే..
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**జయభేరి, హైదరాబాద్ నవంబర్ 21**

తెలంగాణని సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశారని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ఆమె ఆందోళ వ్యక్తం చేశారు. మంగళవారం నాడు జూబ్లీహిల్స్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ..."ఎన్నికల ప్రచారంలో నా మొదటి సమావేశం ఇది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎడ్యుకేటెడ్, ప్రొఫెషనల్స్తో పాటు అన్ని సెక్షన్స్ ఉంటాయి. తెలంగాణలో ఈ ఎలక్షన్స్ చాలా ముఖ్యమైనవి. ఈ ఎలక్షన్స్ ప్రాముఖ్యత ప్రజలకు తెలపాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయటంలో కేసీఆర్ సర్కార్ విఫలమైంది. కేసీఆర్ సర్కార్ అవినీతిపై విచారణ జరిపిస్తాం. బీసీ నేతను ముఖ్యమంత్రి చేసి తీరుతాం. ఎస్సీ వర్గీకరణపై ప్రధానమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం. నీళ్లు, నిధులు, నియామకాల.. తెలంగాణ ఆకాంక్ష నెరవేరలేదు. మిగులు బడ్జెట్తో ఏర్పడిన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారు. హైదరాబాద్ లాంటి సిటీని.. నైపుణ్యం ఉన్న యువతను ఉపయోగించుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్ర చేసిన అప్పులు రాబోయే తరాలకు భారంగా మారుతోంది. దళిత ముఖ్యమంత్రి సంగతి దేవుడెరుగు. డిప్యూటీ సీఎం రాజయ్యను ఆరు నెలలకే తొలగించారు. అక్షరాస్యతలో నేషనల్ యావరేజ్ కంటే తెలంగాణ వెనుకబడింది. కేసీఆర్ ఎన్నికల హామీ 3,116/ నిరుద్యోగ భృతి ఎక్కడ? కేసీఆర్ హయాంలో 6వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని బూతులు తిట్టే ప్రభుత్వం తెలంగాణకు అవసరమా? జనవరి 22వ తేదీన అయోధ్య రామమందిరం ప్రారంభిస్తాం" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

**పెట్రోల్ మీద కేసీఆర్ ప్రభుత్వం వ్యాట్ వేసింది**

"2014లో ఆంధ్ర తెలంగాణ విభజన జరిగినప్పుడు తెలంగాణ దగ్గర ఎక్కువ డబ్బు ఉండేది. హైదరాబాద్ డెవలప్మెంట్ అయి రెవెన్యూ సెంటర్గా మారింది. రెవెన్యూ జనరేట్ చేసే ప్రాంతం తెలంగాణలో హైదరాబాద్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉంది. కానీ అలాంటి తెలంగాణను రెవెన్యూని డెఫిసిట్ చేసిన ఘనత కేసీఆర్కి దక్కుతుంది. కేంద్ర ప్రభుత్వం పాలసీ వల్ల మంచి కంపెనీలు హైదరాబాద్కి వస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ చేయడానికి సత్తా లేకుండా పోయింది. కుటుంబ పాలనా పార్టీ, సరిగ్గా డబ్బు యూస్ చేయలేని పార్టీ మనకు కావాలా..? జూబ్లీహిల్స్లో హయ్యర్ పూర్ సెక్షన్ ఉంది. ఒక్క ప్రాజెక్ట్ని బీఆర్ఎస్ ప్రభుత్వం సరిగ్గా పూర్తి చేయలేదు. కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలను మరిచారు. జూబ్లీహిల్స్లో యంగ్ కాండిడేట్ ఉన్నాడు సపోర్ట్ చేయండి. డెవలప్మెంట్ చేసే పార్టీ కావాలి. ప్రజలకు పనికొచ్చే పనులను కేసీఆర్ చేయట్లేదు. పెట్రోల్ మీద కేసీఆర్ ప్రభుత్వం వ్యాట్ వేసింది. వ్యాట్ని కేంద్ర ప్రభుత్వం వేయలేదు. పార్టీ పేరులో తెలంగాణ తీసేసిన కేసీఆర్..నేడు తెలంగాణ గురించి అన్ని మాట్లాడుతున్నారు" అని నిర్మలా సీతారామన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త కేసీఆర్..

**జయభేరి, మీర్ పేట్:**

అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదు అంటారు, అలాంటిది ఎవ్వరు అడగకుండా, ఎక్కడా ధర్నాలు, రాస్తారోకోలు చెయ్యకుండానే, ఏ రాష్ట్రంలో లేని ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి, వాటిని విజయవంతంగా అమలు చేస్తూ, పేదప్రజలకు అండగా నిలిచిన కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు మీర్ పేట్, శ్రీనివాసనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ సంపూర్ణ మద్దతు తెలుపారు. ఈ సందర్భంగా మీర్ పేట్ లో ప్రచారం చేస్తున్న ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని శ్రీనివాస నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కార్పొరేటర్



జెరిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో, మర్యాద పూర్వకంగా కలిసారు. తమ కాలనీ వాళ్లకు ఏ అవసరం వచ్చినా ఆదుకునే గొప్ప మనసున్న నాయకుడు, పేదలను BLR ట్రస్ట్ ద్వారా సహాయపడుతున్న బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

## బండారి లక్ష్మారెడ్డికి మద్దతిచ్చిన స్వశక్తి ఇండస్ట్రియల్ ఎంటర్ప్రెన్యూయర్స్ అసోసియేషన్

**జయభేరి, కాప్రా :**

ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కుషాయిగూడ లోని స్వశక్తి ఇండస్ట్రియల్ ఎంటర్ప్రెన్యూయర్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో, బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఈ నేపథ్యంలో అసోసియేషన్ వారు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గం చాలా అభివృద్ధి చెందిందని, కేటీఆర్ నాయకత్వంలో ఇండస్ట్రియల్ ఎంటర్ప్రెన్యూయర్స్ కి మంచి సహకారం ఉందని, రాబోయే ఎలక్షన్స్ లో బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని కోరుకుంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామంటూ తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. అనంతరం




200మంది సభ్యులతో కూడిన తమ అసోసియేషన్ కోసం ఒక కార్యాలయం కావాలంటు, దానికి అనువైన కొంత స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాల్సిందిగా కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే తప్పకుండా భవన నిర్మాణానికి కృషి చేస్తానని, అందుకు అసోసియేషన్ సభ్యులందరూ తనకు ఓటు వెయ్యడం పాటు, తమ కాలనీ వాసులందరితో కూడా కారు గుర్తుకు ఓటేపించి ఉప్పల్ నియోజకవర్గంలో తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జీ రావుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గొల్లూరీ అంజయ్య, పి.పావని రెడ్డి, అసోసియేషన్ ప్రసిడెంట్, వైస్ ప్రసిడెంట్, జనరల్ సెక్రటరీ, ట్రేసేరర్ తో పాటు పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పార్టీని నమ్ముకున్న వాళ్లందరినీ రేవంత్ రెడ్డి నట్టేట ముంచాడు

**రామంతపూర్:**

కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న సీనియర్ నాయకులను రేవంత్ రెడ్డి నట్టేట ముంచాడంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యాల ప్రశాంత్ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం రామంతపూర్ డివిజన్ లోని ఓల్డ్ రామంతపూర్ కి చెందిన INTUC యూత్ ప్రసిడెంట్ ముత్యాల ప్రశాంత్, బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో 50మంది కాంగ్రెస్ పార్టీని వీడి, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముత్యాల ప్రశాంత్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని అహర్నిశలు కష్టపడి పని చేస్తూ, 15సంవత్సరాల నుండి కాంగ్రెస్ జెండా మోస్తున్న మాకు సముచిత స్నానం ఇవ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి మొండి వైఖరితో కార్యకర్తలందరూ చెల్లాచెదురై, క్యాడర్ లేని కాంగ్రెస్ పార్టీగా తయారైందని అవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీలో భవిష్యత్ ఉంటుందని బలంగా నమ్ముతూ, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి



గారి నాయకత్వంలో పనిచేయ్యాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్ పార్టీలో చేరామని తెలిపారు. ఈ చేరికల కార్యక్రమంలో ముత్యాల పండు, ముత్యాల రమేష్, ఆనంద్, ముత్యాల ఐలేష్, రాజు, శేఖర్, సాయి, అజార్, శ్రీను, సంతోష్, మల్లేష్, మహేష్, శ్రీరాములు, శంకర్, పండు తదితరులు పాల్గొన్నారు



## భవిష్యత్ తరాల కోసం బిఅర్ఎస్ పార్టీని గెలిపిస్తాం

**జయభేరి, ఉప్పల్:**

ఉప్పల్ డివిజన్ లోని సూర్యనగర్ కమ్యూనిటీ హాల్లో గోల్డెన్ బోర్డ్స్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారు ఎర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు తమ కాలనీలోని పలు సమస్యల గురించి విన్నవిస్తూనే, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ చాలా అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పటి తెలంగాణకు ఇప్పటి తెలంగాణకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అయితే భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తనకు మద్దతు తెలిపిన అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ ఎన్నికల తర్వాత పూర్తి చేస్తామంటూ, అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఎన్నికల విధులకు ఆటంకం

### పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అధికారులు

**జయభేరి, మేడ్చల్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వేణుగోపాల స్వామి గుడివద్ద జరిగిన కాంగ్రెస్ సభ రసాభాసగా మారింది. ఎలక్షన్ కమీషన్ సర్వైలైన్ వీడియో టీం కాంగ్రెస్ సభ ఎక్స్పెడెచర్ ను కవర్ చేస్తున్న సమయంలో ఈసి వీడియో గ్రాపర్ లపై దాడికి దిగారు కాంగ్రెస్ నాయకులు. వీడియో కెమెరాతో పాటు చీఫ్ లు, మొబైల్స్ ఫోన్ లు లాక్కొని దౌర్జన్యానికి దిగిన కాంగ్రెస్ కార్యకర్తలపై జీడిమెట్ల పోలీసులకు పిర్యాదు చేశారు. ఈసి సర్వైలైన్ టీం హెడ్ రమేష్, నాగరాజ్. ఈసీ టీం ఇచ్చిన పిర్యాదు మేరకు ఇద్దరు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. వారిపై ఐపిసీ 384,334,188 సెక్షన్ ల క్రింద కేసు నమోదు చేసి ఈసీ సర్వైలైన్ కెమెరాతో పాటు చిప్ లను తిరిగిచ్చినట్టు మీడియాకు తెలిపారు జీడిమెట్ల సిఐ పవన్ కుమార్..

ప్రభాత జయభేరి
jayabheridaily.com



## బలమైన సంకల్పం ఉన్న చోటే.. విజయం ఉంటుంది

జయభేరి, ఘట్ కేసర్ :

ఘట్కేసర్ మండలం లోని అంబేద్కర్ చౌరస్తా, అంబేద్కర్ నగర్, NFC లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాజి ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ తో కలిసి పాల్గొన్న వజ్రేష్ యాదవ్. మల్లారెడ్డి అరాచకాలకి చెక్ పెట్టే సమయం వచ్చింది అని అభివృద్ధి చేయలేదు. కాబట్టే రోజు ప్రచారానికి రావడానికి వెనకడుగు వేస్తున్నాడు అని, మల్లా రెడ్డి ఓటు అడగడానికి వస్తే ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమములో BRS బ్యాంక్ సొసైటీ డైరెక్టర్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజి ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.



## గడప గడపకు కాంగ్రెస్ పాదయాత్ర

జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, తోటకూర అజయ్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. గడప గడపకు కాంగ్రెస్ పాదయాత్ర 9, 10వ డివిజన్ లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల హామీలను ప్రజల వద్దకు చేర్చాలని, బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ అవినీతి అక్రమాలను నిర్లక్ష్యపు పరిపాలనను ఎండగడుతూ ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశంతో మల్లికార్జున నగర్ లో శ్రీ సాయిబాబా ఆలయాన్ని దర్శించుకొని అక్కడి నుండి గడప గడపకు తిరగడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జంగాచారి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాదం గౌడ్, దర్గా సుధాకర్ రెడ్డి, అంజిరెడ్డి, కౌడి కుమార్, రంజిత్ కుమార్, లక్ష్మి, పుట్ట లక్ష్మణ్, సుశాంత్, నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వరద ముప్పు ప్రాంతాల సమస్య పూర్తి బాధ్యత నాదే

- ఆశ ఉన్నవాడిని గెలిపిస్తే సమస్యలు ఎప్పటికీ తీరవు
- ఆశయంతో ఉన్న వాడిని ఎన్నుకుంటే సమస్యలు ఉండవు
- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

జయభేరి, ఘట్ కేసర్ :

మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపల్ అధ్యక్షులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో సత్యనారయణ కాలనీ, శిల్పానగర్, SV నగర్, విజయపురి కాలనీ, సింహపురి కాలనీ, బాలజీ నగర్ వెస్ట్ గాంధి నగర్, ఈస్ట్ గాంధి నగర్, నేతాజీ నగర్, రాజ్ సుఖ్ నగర్, రాంపల్లి X రోడ్ నుండి శివాలయం రోడ్ లో ప్రచార కార్యక్రమం. బైక్ ర్యాలీకి ముఖ్యఅతిథిగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. 200 ద్విచక్ర వాహనాలతో ప్రజా సంకల్పయాత్ర ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాగారం వరద ముప్పు ప్రాంతాల సమస్య పూర్తి బాధ్యత నాదేనని నగరం ప్రజలకు వాగ్దానం ఇచ్చారు. ఆశయంతో ఉన్న వాడిని ఎన్నుకుంటే సమస్యలు అనేవి ఉండవని ఆశతో ఉన్న వారిని ఎన్నుకుంటే సమస్యలు ఎప్పటికీ పరిష్కారం కావని సమస్యలు పరిష్కారం కావాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.



## షాద్నగర్ నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారం

జయభేరి, షాద్నగర్ :

శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్నగర్ మండలం వెంకన్నగూడ, కొండన్నగూడ, బుచ్చిగూడ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరు గ్యారెంటీ ల పథకాలను ఇంటింటికీ వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, నందిగామ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

# మా సంపూర్ణ పూర్తి మద్దతు బిఎల్ఆర్ కే..

జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ ముదిరాజ్ సంఘం సమావేశం అధ్యక్షులు మహంకాళి నరసింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ముదిరాజ్ సంఘం భవన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, స్టాండింగ్ కమిటీ మెంబర్ గొల్లూరి అంజయ్య హాజరైనారు. ముదిరాజ్ సంఘం ఏర్పాటుచేసిన సభలో బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి ఘనంగా సత్కరించడం జరిగింది. ముదిరాజ్ సంఘం వారు తమ సంపూర్ణ పూర్తి మద్దతు ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి ఉంటుందని సభాముఖంగా తెలియజేసారు. వారి సంగం సమస్యలు ప్రధాన సమస్య వారికి పెద్దమ్మ గుడి, సంబంధించిన స్థలం, ముదిరాజ్ సంఘానికి భవనానికి ఉప్పల్ భగాయత్ లో స్థలం కూడా కేటాయించాలని వారి దృష్టికి రావడం జరిగింది. అనంతరం బండారి





లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ముదిరాజ్ సంఘం వారు అడిగిన సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని, కావున రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోని ప్రతి ఒక్కరికి కరపత్ర రూపంలో పంపిణీ చేస్తూ ముదిరాజ్ సంఘం కుటుంబ సభ్యులందరూ బండారి లక్ష్మారెడ్డి నాయకత్వం బలపరచాలని కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంగం సభ్యులు అరటికాయల భాస్కర్ ముదిరాజ్, బరంపేట రామరాజు ప్రధాన కార్యదర్శి, చంద్రుడు ముదిరాజ్, ఈగ సంతోష్ కుమార్ ముదిరాజ్, కొక్కొండ జగన్, పిల్లి నాగరాజు ముదిరాజ్, వెంకటేష్, రాపాక వెంకటేష్, మండల శేఖర్, కవిత, రాపాక ఝాన్సీ, అరటికాయల కృష్ణ, బోరంపేట హరికృష్ణ జంగీర్ ముదిరాజ్ సంఘం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఆర్ గెలవాలని ప్రార్థిస్తున్న క్రైస్తవ సోదరులు

జయభేరి, ఉప్పల్ :

ఎవరు ఎన్ని చెప్పినా రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయని బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం, చిల్కానగర్ డివిజన్, న్యూ రాంనగర్ కాలనీలో, ఇమాన్యుల్ రాజ్, నీలిమ నూతన మందిర ప్రతిష్ఠ, 38వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యతిధులుగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో పాస్టర్ ఇమాన్యుల్ రాజ్, ఇతర పాస్టర్లు, రాష్ట్రంలో కేసీఆర్, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి భారీ విజయం



సాధించాలని ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఎవరు ఎన్ని



చెప్పినా రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయన్నారు. క్రైస్తవ సోదరులకి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీఠం వేసిందని, చిల్కానగర్ డివిజన్ క్రైస్తవ సోదరులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఎటువంటి సహాయ సహకారాలకైనా తనని సంప్రదించొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ లు జీకే బాబు, జేమ్స్ రాజు, పీటర్ పాల్, రాజరత్నం, పరంజ్యోతి మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లూరి అంజన్న, వీబీ నరసింహ, పల్లె నర్సింగ్ రావు, ఏదుల కొండల్ రెడ్డి, పిట్టల నరేష్, మాస శేఖర్, Md అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో మన బస్తి మన బిఎల్ఆర్ సమావేశం

జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ డివిజన్ ఓల్డ్ ఉప్పల్ శ్రీరామ్ కాలనీ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది. శ్రీరామ కాలనీ శివ అధ్యక్షులు ఏర్పాటుచేసిన సమావేశంలో బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, మేకల భాస్కర్ రెడ్డి అరటికాయల భాస్కర్, ఆకుల మహేందర్ పాల్గొని వారి మద్దతు కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన శ్రీరామా కాలనీ సభ్యులు తమ పూర్తి మద్దతు



ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి ఉంటుందని తెలియజేశారు. సమావేశాన్ని ఉద్దేశించి బండారిలక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. శ్రీరామ కాలనీ వారి సమస్యలు రోడ్లు డ్రైనేజీ, కమ్యూనిటీహాల్ లాంటి సమస్యలు వారి దృష్టికి తీసుకురావడంతో ఏమున్నా వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ గడిచిన 9 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం ఎంత అభివృద్ధి పథంలో నిలిచింది అన్నది అందరికీ తెలిసిన విషయమన్నారు. ఈ ఎన్నికల్లో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను కరపత్ర రూపంలో పంపిణీ చేస్తూ రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ వాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జమిలి ఎన్నికలు దేశప్రయోజనాలతో ముడిపడిన అంశం

- జమిలితో దేశప్రజలకే ప్రయోజనం చేకూరుతుంది
- జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జమిలి ఎన్నికల ఆలోచనకు మద్దతు ఇవ్వాలని
- రాజకీయ పార్టీలను కోరిన మాజీ రాష్ట్రపతి రామ్నాథ్

జయభేరి, లక్నో నవంబర్ 21

జమిలి ఎన్నికల పై మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికలు దేశప్రయోజనాలతో ముడిపడిన అంశమని అన్నారు. జమిలితో దేశప్రజలకే ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంపై సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే.ఉత్తరప్రదేశ్లోని రాయ్బరేలీలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న కోవింద్ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఒకే దేశం – ఒకే ఎన్నికకు మద్దతు తెలిపారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జమిలి ఎన్నికల ఆలోచనకు మద్దతు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను రామ్నాథ్ కోవింద్ కోరారు. ప్రజలు దీని నుండి ఎక్కువ ప్రయోజనం పొందుతారని అన్నారు. పార్టీతో సంబంధం లేకుండా కేంద్రంలో ఉన్నవారికి కూడా మేలు జరుగుతుందని వివరించారు.'దేశంలో జమిలి ఎన్నికల కోసం ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీకి నన్ను చైర్మన్గా నియమించింది. ఈ కమిటీ అధ్యయనం చేసి జమిలి ఎన్నికలు అమలు చేయడంపై ప్రభుత్వానికి సూచనలు ఇస్తుంది. ఇప్పటికే దేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలను తీసుకున్నాం. అన్ని పార్టీలూ ఏదో ఒక సమయంలో జమిలి ఎన్నికలకు మద్దతు ఇచ్చాయి. ఒకే దేశం – ఒకే ఎన్నికలు అమలు చేస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకే మేలు జరుగుతుంది. అది బీజేపీ కావొచ్చు.. కాంగ్రెస్ కావొచ్చు. లేదా మరే ఇతర రాజకీయ పార్టీ అయినా కావొచ్చు. అందులో ఎటువంటి వివక్షా లేదు. ముఖ్యంగా ప్రజలే దీని నుండి ఎక్కువ ప్రయోజనం పొందుతారు. ఒకేసారి ఎన్నికల ద్వారా డబ్బు ఆదా అవుతుంది. దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని దేశ అభివృద్ధికి ఉపయోగించవచ్చు. ఇది జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయం. ఒక రాజకీయ పార్టీ ప్రయోజనాలతో ముడిపడింది కాదు. అందుకే దేశానికి మేలు జరిగేలా నిర్మాణాత్మకంగా సహకరించాలని అన్ని పార్టీలను అభ్యర్థిస్తున్నాం' అని అన్నారు.కాగా, దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణపై గత కొంతకాలంగా చర్చ జరుగుతూ వస్తున్నది. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై కూడా భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు జమిలి ఎన్నికలతో ప్రయోజనాలు ఉన్నాయంటే, ఇంకొందరేమో జమిలి ఎన్నికలతో ఒరిగేదేమీ లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల నిర్వహణపై ఓ క్లారిటీ కోసం కేంద్రం కమిటీని నియమించింది. ఈ కమిటీకి మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వం వహిస్తున్నారు.

## మళ్లీ తెరపైకి తెలంగాణం

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 21:

"కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే.. ప్రాంతీయ పార్టీలే చక్రం తిప్పుతాయి " ఇటీవలి ఎన్నికల ప్రచార సభల్లో భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ చేస్తున్న, చేసిన వ్యాఖ్యల్లో కీలకమైనవి ఇవి. మొదట్లో ఆయన జాతీయ రాజకీయ ప్రస్తావన తీసుకు రాలేదు. కానీ రెండో విడత ప్రచారంలో కేంద్రం వచ్చే ప్రభుత్వం గురించి చెబుతున్నారు. ప్రాంతీయ పార్టీల హవా గురించి చెబుతున్నారు. కేసీఆర్ ప్రాంతీయ పార్టీల గురించి చెప్పినప్పుడల్లా ఎక్కువ మందికి ఒకటే డౌట్ వస్తోంది. ఇప్పుడు భారత రాష్ట్ర సమితి జాతీయ పార్టీనా... రాష్ట్ర పార్టీనా అనే. తెలంగాణలో సాధించాల్సింది అయిపోయిందని.. ఇక దేశంలో గుణాత్మక మార్పు తీసుకు రావాలన్న లక్ష్యంతో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చి.. జాతీయ పార్టీగా ప్రకటించుకున్నారు. భారత రాష్ట్ర సమితి కాదు.. మనది తెలంగాణ రాష్ట్ర సమితినే అన్నట్లుగానే బీఆర్ఎస్ ప్రచార వ్యూహం ఉంది. ఒక్క కేసీఆర్ మాత్రమే కాదు.. బీఆర్ఎస్ ముఖ్య నేతలందరిదీ అదే మాట. ఖానాపూర్ లో కేటీఆర్ ఢిల్లీ నేతలొస్తారు.. వాళ్లని తరిమికొడతదాం అని పిలుపునిచ్చారు. ఢిల్లీ జాతీయ పార్టీలను నమ్మొద్దని వారే చెబుతున్నారు. ప్రాంతీయ పార్టీ అయిన బీఆరెస్నే గెలిపించాలని కోరుతున్నారు. బీఆర్ఎస్ ను జాతీయ పార్టీగా మార్చారనే సంగతినే మర్చిపోయినట్లుగా వీరంతా ప్రచారం చేయడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఉద్దేశపూర్వకంగానే ఈ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రాంతీయ సెంటిమెంట్ను ఉపయోగిస్తున్నారని భావిస్తున్నారు. టీఆరెస్ బీఆరెస్గా మారిన క్రమంలో పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటించారు. పంజాబ్, ఢిల్లీ, బీహార్, మహారాష్ట్ర, బెంగాల్, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లారు. అక్కడి అధికారంలో ఉన్న నేతలను, ప్రతిపక్ష నేతలను కలిశారు. జాతీయ స్థాయిలో చేయాల్సిన పనులపై చర్చించారు. రైతు ఉద్యమంలో చనిపోయిన పంజాబ్ రైతులకు, గల్వాన్ పోరులోని అమరుల కుటుంబాలకు చెక్కులు ఇచ్చారు. పార్టీ పేరు మార్చిన తర్వాత ఒడిషా, ఏపీలకు అధ్యక్షుల్ని ప్రకటించారు. మహారాష్ట్ర పై కేంద్రీకరించిన కేసీఆర్.. కొందరు నేతలను హైదరాబాద్కు పిలిపించి.. గులాబీ కండువాలు కప్పారు. మహారాష్ట్రలో దున్నేస్తామని కూడా కేసీఆర్ గట్టిగా ప్రచారం చేశారు. కానీ హఠాత్తుగా అసలు ఇతర రాష్ట్రాల్లో బీఆర్ఎస్ గురించి మాట్లాడటం లేదు. ఒడిషా బీఆర్ఎస్ చీఫ్ మళ్లీ కాంగ్రెస్ లో చేరిపోయారు. ఏపీ బీఆర్ఎస్ చీఫ్ న తెలంగాణలో కనిపించకుండా ఆదేశాలు ఇచ్చారు. జాతీయ రాజకీయాల్లో గుణాత్మక మార్పు తెస్తామని చెబుతూ టీఆరెస్ను బీఆరెస్గా మార్చారు ముఖ్యమంత్రి కేసీఆర్. తెలంగాణ సాధన కోసం పుట్టిన పార్టీగా తెలంగాణ ఆత్మను బీఆరెస్గా మార్చడంతో చంపుకొన్నారని అప్పట్లోనే విమర్శలు వచ్చాయి. వాటిని బీఆరెస్ నాయకత్వం కొట్టిపారేసింది. కానీ.. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీ అధినేతగానే మాట్లాడుతుండటంతో ఎన్నికల్లో గడ్డు పరిస్థితి ఏర్పడటమే కారణమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఎన్నికల ప్రచారసభల్లో మాట్లాడుతున్న కేసీఆర్, కేటీఆర్, హరీశ్ ఇతర నాయకులు కాంగ్రెస్, బీజేపీలపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ.. అవి ఢిల్లీ పార్టీలని, ఆ పార్టీలకు ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ఢిల్లీకి గులాములని మండిపడుతున్నారు. మళ్లీ తెలంగాణ.. వారికి గులాములుగా ఉండాలా? సీల్డ్ కవర్ సీఎంలు కావాలా? టూరిస్టులు కావాలా? అని ప్రశ్నలు గుప్పిస్తుండటాన్ని పలువురు రాజకీయ విశ్లేషకులు ప్రస్తావిస్తున్నారు. మరి దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు కోసమే బీఆరెస్గా మార్చుతున్నామని చెప్పారు కదా అనే డౌట్ ను మాత్రం ఇక్కడ రానీయడం లేదు. ఆ పార్టీకి కుల, మతాలకు అతీతమైన ఓటు బ్యాంక్ కేవలం తెలంగాణ వాదం మీదనే ఉంది. అవే ఆ పార్టీకి కవచ కుండలాలు. వాటిని తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా కాపాడుకుంటూ వస్తున్నారు. టీఆర్ఎస్ విజయాల్లో తెలంగాణ వాదానిదే అగ్రస్థానం. ఆ పార్టీని బీఆర్ఎస్ గా మారుస్తున్నప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు . కేసీఆర్ తప్పు చేస్తున్నారని అనుకున్నారు. కానీ కేసీఆర్ ముందుకే వెళ్లారు. ఇప్పుడు ఎన్నికల్లో ఉన్న పరిస్థితుల్ని చూసినా . తర్వాత తన బలాన్ని తాను మళ్లీ తెచ్చుకోవాలని డిసైడయ్యి.. వ్యూహం మార్చినట్లుగా భావిస్తున్నారు. తెలంగాణ సెంటిమెంట్ తో... మరోసారి విజయం సాధిస్తే.. ఇతర రాష్ట్రాల్లో కేసీఆర్ ఆయా రాష్ట్రాలకు మేలు చేస్తామని చెప్పి రాజకీయాలు చేయగలరా అన్న సందేహం వస్తుంది. కానీ.. కేసీఆర్ అంటేనే.. తెలంగాణ అనే బ్రాండ్ ఉందని.. ఇతర రాష్ట్రాలు కూడా యాక్సెప్ట్ చేస్తాయని బీఆర్ఎస్ వర్గాలు ధీమాగా ఉన్నాయి. మహారాష్ట్రలో భారీగా జరిగిన చేరికలే సాక్ష్యమంటున్నారు. మూడోసారి కేసీఆర్ గెలిస్తే ఎలా గెలిచారన్న సంగతిని మర్చిపోతారని.. దేశవ్యాప్తంగా ఆయనకు క్రేజ్ వస్తుందని.. నమ్ముతున్నారు. అదే జాతీయ పార్టీ విస్తరణకు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# రెండెంకల నుంచి సున్నా

## కనీసం ఈ సారైనా అడుగు పెడతారా..?

**జయభేరి, ఖమ్మం, నల్గొండ, నవంబర్ 21:**

ఒకప్పుడు ఎర్రజెండా అంటే ప్రజల్లో ఓ భరోసా.. తమ సమస్యలపై గళం విప్పుతారని..వామపక్ష పార్టీలు అంటే సర్కారు వెన్నులో వణుకు.ప్రజల కోసం మిలిటెంట్ పోరాటానికైనా వెనుకాడరని... అధికారంలోకి రావాలంటే.. కమ్యూనిస్టులతో మిత్రుత్వం నెరపాల్సిందే అన్నది ఒకప్పటి ఎన్నికల స్ట్రాటజీ.. అలాంటి కమ్యూనిస్టు పార్టీలైన సీపీఐ, సీపీఎం ఎన్నికల రాజకీయాల్లో తన ఉనికిని కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్న దీన స్థితిలో ఉన్నాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో వామపక్ష పార్టీలు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఈ స్థితి నుండి గట్టెక్కాలంటే సీపీఐ, సీపీఎంలు విలీనం కావాలన్న డిమాండ్ రెండు పార్టీల్లో గట్టిగానే వినిపిస్తోంది. కాని వర్గ శత్రువు ఎవరు అన్న అంశంపై రెండుపార్టీల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. ఈ కారణంతో రెండు పార్టీల మధ్య వైరుధ్యం కొనసాగుతోంది. అయితే తాజా రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రజా సమస్యలే ఎజెండాగా పని చేస్తేనే ఈ రెండు పార్టీలకు రాజకీయాల్లో మనుగడ సాధ్యమని లేదంటే రోజు రోజుకు ఎర్రజెండా ప్రాభవం తగ్గిపోయే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తెలంగాణలో గడ్డపై కమ్యూనిస్టు పార్టీల ప్రాభవం ఒకప్పుడు అంతా ఇంతా కాదు. నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి నిన్నటి తెలంగాణ ఉద్యమం వరకు ఎర్రజెండా పాత్ర మరువలేనిది. అలాంటిది ఇవాళ తమ ఉనికి కోసం కొట్లాడే పరిస్థితి నెలకొంది. ఎన్నికల రాజకీయాల్లో కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేస్తే ఎక్కువ సీట్లు గెలుస్తామనుకునే పార్టీలు ఇవాళ కమ్యూనిస్టులకు ఏదో ఒకటి సీటు ఇస్తాం.. మాతో కలిస్తే కలవండి లేదంటే మీ ఇష్టం అన్న పరిస్థితికి ఎర్రజెండా పార్టీలు దిగజారాయి. తొలి సార్వత్రిక ఎన్నికలు దేశంలో 1952లో జరిగాయి. ఆ ఎన్నికల్లో తెలంగాణ ప్రాంతం నిజాం ఏలుబడిలో హైదరాబాద్ రాష్ట్రంగా ఉంది. ఇక అప్పటికి ఆంధ్రప్రదేశ్ ఏర్పడలేదు. మద్రాసు ప్రెసిడెన్సీలో భాగంగా ఆంధ్ర ప్రాంతం ఉంది. ఆ ఎన్నికల్లో కమ్యూనిస్టులు పోటీ చేసి 41 స్థానాల్లో గెలిచారు. తెలంగాణ లో చిన్న చిన్న పార్టీలన్నింటిని కలుపుకుని డెమొక్రటిక్ ఫ్రంట్ పేరుతో కమ్యూనిస్టు పార్టీ బరిలోకి దిగి 37 స్థానాల్లో గెలిచింది. 1962 లో కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలిపోయి సీపీఐ, సీపీఎం పార్టీలుగా రూపొందాయి. అప్పటి నుంచి ఆ రెండు పార్టీలు తమ ప్రాభవాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాత ప్రతీ ఎన్నికల్లో వారి ఓటింగ్ శాతం, సీట్లు తగ్గిపోయాయి. ఇక



తెలంగాణ ఏర్పడే నాటి పరిస్థితులను గమనిస్తే.. 2014లో ఉమ్మడి రాష్ట్రంలోనే సాధారణ ఎన్నికలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రకటన తర్వాత జరిగిన ఎన్నికలు ఇవి. ఇందులో అప్పటికే తెలంగాణ చాంపియన్ గా టీఆర్ఎస్, ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ బరిలో ఉంటే, టీడీపీ, వైఎస్ఆర్సీపీ, బీజేపీ, ఎంఐఎం లతో పాటు సీపీఐ, సీపీఎం పార్టీలు ప్రధాన పార్టీలుగా పోటీ పడ్డాయి. టీఆర్ఎస్ ఆ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే ఈ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎంలు కేవలం చెరో స్థానాన్ని మాత్రమే గెల్చుకున్నాయి. ఎస్టీ నియోజకవర్గాలైన భద్రాచలం నుండి సీపీఎం తరపున సున్నం రాజయ్య, సీపీఐ పార్టీ తరపున పోటీ చేసి దేవరకొండ నియోజకవర్గం నుండి రవీంద్రనాయక్ మాత్రమే గెలిచారు. ఆ ఎన్నికల్లో సీపీఐ 38 స్థానాల్లో పోటీ చేస్తే ఒక్క సీటు మాత్రమే గెల్చుకుంది. ఇక సీపీఎం 68 స్థానాల్లో పోటీ చేసి కేవలం ఒక్క సీటులో మాత్రమే గెలిచింది.

సీపీఐకి 2014లో 2.54,859 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. అంటే మొత్తం ఓట్లలో సీపీఐ సాధించిన ఓటింగ్ శాతం కేవలం 0.53 శాతం మాత్రమే. 2009 ఎన్నికలతో పోల్చితే సీపీఐ ఓటింగ్ 0.69 శాతం తగ్గింది. సీపీఎం విషయానికి వస్తే మొత్తం 4,07,376 ఓట్లను సాధించగా ఓటింగ్ శాతం 0.84 మాత్రమే. 2009 ఎన్నికలతో పోల్చితే సీపీఎం కూడా 0.59 శాతం ఓట్లను కోల్పోయింది. ఇక సీపీఐ, సీపీఎం పార్టీలతో పోల్చితే..తెలంగాణలోని ప్రాతినిధ్యం లేని బీఎస్పీ పార్టీ నుంచి ఇద్దరు, మరో ఇద్దరు ఇండిపెండెంట్లు గెలవడం విశేషం. ఈ విధంగా వామపక్ష పార్టీలు ఎన్నికల రాజకీయాల్లో మసకబారడం మొదలు పెట్టాయి.ఇక 2014 తర్వాత వచ్చిన ముందస్తు ఎన్నికల్లో వామపక్ష పార్టీల పరిస్థితి మరీ ఘోరం. 2018 ఎన్నికలకు వస్తే ఆ ఎన్నికల్లోను రెండు ఎర్రజెండా పార్టీలు మరింత క్షీణ దశకు చెరుకున్నట్లు ఓటింగ్ శాతం చెబుతోంది. ఈ ఎన్నికల్లో సీపీఐ మూడు స్థానాల్లోనే పోటీకి దిగింది. కానీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. సీపీఎం 26 స్థానాల్లో బరిలోకి దిగి ఒక్క సీటు గెలవలేదు. ఈ ఎన్నికల్లో సీపీఐ కేవలం 83,215 ఓట్లు మాత్రమే సాధిస్తే, సీపీఎం 91,099 ఓట్లు మాత్రమే సాధించింది. 2014 ఎన్నికల్లో సీపీఐ 0.53 శాతం ఓట్లు సాధించగలిగితే 2018 ఎన్నికల్లో 0.40 శాతం ఓట్లు మాత్రమే సాదించింది. 0.13 శాతం ఓట్లను కోల్పోయింది. ఇక సీపీఎం 2014 ఎన్నికల్లో 0.84 శాతం ఓట్లను సాధిస్తే, 2018 వచ్చే నాటికి ఆ పార్టీ సాధించిన ఓటింగ్ శాతం 0.44 శాతం మాత్రమే.సీపీఎం పార్టీ 0. 4శాతం ఓట్లను కోల్పోయింది.2023 ఎన్నికల్లో సీపీఐ ఒక్క స్థానంలోనే బరిలోకి దిగింది. కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్న సీపీఐ పార్టీ, కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును బరిలోకి దింపింది. అయితే ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి బరిలో ఉన్నారు. ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది.

అయితే సీపీఐ పార్టీ గెలుపు కూడా అంత సులువుగా లేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ఓటింగ్ అంతా సీపీఐకి షేర్ అవుతుందా లేదా అన్న ఆందోళన ఎర్రజెండా పార్టీ నేతల్లో నెలకొంది. మరో వైపు బరిలో దిగిన జలగం వెంకట్రావు బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేక ఓట్లను చీల్చుతే అది సీపీఐ కి నష్టం చేకూరే అవకాశం ఉంది. కాబట్టి సీపీఐ గెలుపు ఇక్కడ నల్లేరు మీద నడకలా మాత్రం లేదు.ఇక సీపీఎం పార్టీ ఒంటరిగానే ఈ ఎన్నికల్లోనూ బరిలోకి దిగింది. మునుగోడులో చేసిన సాయానికి బీఆర్ఎస్ తో పొత్తు ఉంటుందని భావించినా.. కాంగ్రెస్ తో కలిసి పోటీలో దిగుదామనుకున్నా... అదీ కుదరక చివరకు ఈఎన్నికల్లో ఒంటరిగానే బరిలో నిలిచింది. తెలంగాణలో 17 స్థానాల్లో సీపీఎం తన అభ్యర్థులను నిలబెట్టింది. పాలేరు నియోజకవర్గంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్వయంగా ఎన్నికల బరిలో నిలిచారు. ఇక ఈ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు ఎన్నికల్లో నిలబడటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ఎన్నికల్లో ఇద్దరు వామపక్ష పార్టీ సారథులు గెలిచి అసెంబ్లీలో కాలుపెడతారా.. లేక 2018 ఎన్నికల మాదిరి వామపక్ష పార్టీలు డకౌట్ అవుతాయా అన్నది చూడాలి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజా పోరాటాలు చేసిన ఘన చరిత్ర సీపీఐ, సీపీఎం పార్టీలది. రైతులు, కార్మికులు, వ్యసాయ కూలీలు, పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, కరెంటు చార్జీల పెంపు ప్రజా సమస్యలే ఏజెండాగా పని చేసేవి. ఆయా ప్రభుత్వాలు సైతం కమ్యూనిస్టు పోరాటాలకు భయపడి వారి ఎజెండా అమలుకు సిద్ధపడేవి. అలాంటి ఉభయ కమ్యూనిస్టు పార్టీలు తమ ప్రాభవాన్ని కోల్పోతున్నాయి. హైదరాబాద్ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీలు ఇవాళ శాసన సభలో ప్రాతినిధ్యం లేని పరిస్థితికి దారి తీసింది. భూపోరాటలతో రాష్ట్ర సర్కార్ ను ముప్పతిప్పలు పెట్టిన పార్టీలు ఇవాళ పార్టీకి ఊపిరిలూదేందుకు కష్టపడాల్సి వస్తోంది. తెలంగాణ ఉద్యమం కారణంగా ఈ రెండు పార్టీలు తమ ఉనికిని కోల్పోయాన్నది కొందరి రాజకీయ విశ్లేషకుల వాదన. ప్రజా సమస్యల కన్నా పెద్ద డిమాండ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండు వామపక్ష పార్టీలకు తెలంగాణలోనే బలమెక్కువ. అయితే ఇక్కడి ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను గుర్తించడంలో రెండు పార్టీలు విఫలమవడమే ఇందుకు కారణమని చెబుతారు. ఆలస్యంగా అయినా సీపీఐ తెలంగాణకు మద్ధతు పలకగా, సీపీఎం పార్టీ సమైక్యాంధ్రకు కట్టుబడి ఉంది. ఈ వైఖరి కారణంగా సీపీఎం తెలంగాణలో కొంత వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇక సీపీఐ తెలంగాణకు మద్దతు ఇచ్చినా, అందుకు తగిన రీతిలో పోరాటరూపాలను ఎంచుకుని దూకుడుగా తెలంగాణ ప్రజల మనసు గెలిచేలా సరైన ప్రణాళికతో పని చేయకపోవడం వల్ల వెనుకపడిందని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ప్రజా సమస్యలను గుర్తించి, పోరాడే ప్రణాళిక సరిగా లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందన్నది బహిరంగ రహస్యమే. ఈ ఎన్నికల్లో కూడా ఒక్క సీటు గెలవకపోతే ఈ రెండు పార్టీల్లోని కార్యకర్తల్లో నైరాశ్యం, ప్రజల్లో ఆదరణ తగ్గిపోవడం ఖాయమని విశ్లేషిస్తున్నారు.

## ఎన్నికల్లో నోట్ల కట్టల ప్రవాహం

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 21 :**

ఎన్నికలంటే డబ్బులు, మద్యం, గిఫ్ట్లు, ఆభరణలు, ఉచితాలు.. ప్రజలను తమవైపునకు తిప్పుకునేందుకు ఎన్నో ఎత్తుగడులు వేస్తుంటాయి పార్టీలు. ఓటర్లను మభ్యపెట్టేందుకు, ఓట్లు దండుకునేందుకు డబ్బులను ఎరగా వేస్తుంటాయి. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ఇవి సర్వ సాధారణం ఐపోయాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల వేళ భారీగా నగదు బయటపడుతోంది. పోలీసులు ఎక్కకడిక్కడ తనిఖీలు చేస్తుండగా.. రోజు కోట్ల రూపాయలు విలువ చేసే మద్యం, ఆభరణలు సీజ్ అవుతున్నాయి. ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉండగా.. తెలంగాణలో ఇది చాలా ఎక్కువగా ఉంది. ఎన్నికలు జరుగుతున్న 5 రాష్ట్రాల్లో భారీగా సొత్తు సీజ్ అవ్వగా.. ఇప్పటివరకూ 5 రాష్ట్రాల్లో రూ.1760 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు. 2018 ఎన్నికలతో పోలిస్తే ఇది ఏడు రెట్లు ఎక్కువ. అత్యధికంగా తెలంగాణలోనే రూ.225.25 కోట్ల నగదును సీజ్ చేశారు. ఈ లిస్ట్లో రెండో స్థానంలో రాజస్థాన్ ఉంది. ఈ ఎడారి రాష్ట్రంలో రూ. 93.17 కోట్ల నగదును పట్టుకున్నారు. మధ్యప్రదేశ్లో రూ.33.72 కోట్లు, చత్తీస్గఢ్లో రూ.20.77 కోట్లు సీజ్ చేశారు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలకు 228 మంది అబ్జర్వర్లను పంపింది ఈసీ. ఎన్నికల వ్యయ మానిటరింగ్ సిస్టమ్ (ESMS) ద్వారా ప్రక్రియ ఈజీ అయ్యింది. ఎన్నికల వ్యయ పర్యవేక్షణ ప్రక్రియలో ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు పాల్గొన్నాయి. ఇది రియల్ టైమ్ రిపోర్టింగ్ను సులభతరం చేసింది. అంటే సమాచారాన్ని సేకరించడంలో సమయాన్ని ఆదా చేసింది. వివిధ ఏజెన్సీల నుంచి అందిన నివేదికలను కంపైల్ చేశారు. కమీషన్ చీఫ్ సెక్రటరీలు, డీజీపీలు, ఎక్సైజ్లతో కూడా సమీక్షలు నిర్వహించింది ఈసీ.ఇటు అన్ని రాష్టాల కంటే తెలంగాణలోనే నగదు ఎక్కువగా జప్తు అవుతోంది. లిక్కర్ సీజ్లో కూడా తెలంగాణ టాప్లో ఉంది. మధ్యప్రదేశ్లో రూ.69.85 కోట్ల విలువ చేసే మద్యం సీజ్ అవ్వగా.. ఇటు తెలంగాణలో 86.82 కోట్ల లిక్కర్ను సీజ్ చేశారు.

## మైనంపల్లి ఆస్తులపై ఈసీ ఆరా

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 21 :**

మల్కాజిగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు, మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి రోహిత్కు చిక్కులు తప్పవా..? విలాసవంతమైన కార్లతో వారు చేసే హంగామానే.. వారికి ఇబ్బందులు తెచ్చిపెట్టనుందా? ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్న ఆస్తులు? బయట కనిపిస్తున్న విలాసాలకు పొంతన లేదని ఐటీ, ఈసీకి అందుతున్న ఫిర్యాదులతో వారిపై చర్యలు తప్పవా? అంటే అవుననే సమాధానం ఇస్తున్నాయి జరుగుతున్న పరిణామాలు. మైనంపల్లి హనుమంతరావు ఫ్యామిలీపై వరుస ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారంటూ వీరిపై ఐటీ, ఈసీకి ఫిర్యాదులు అందుతున్నాయి. ఇందే అంశంపై న్యాయవాది రాములు లోకాయుక్త, ఈసీ, ఐటీ అధికారులకు ఫిర్యాదులు చేశారు.మైనంపల్లి హనుమంతరావు అధికార దుర్వినియోగం, అవినీతికి పాల్పడ్డాడని లోకాయుక్తలో పిర్యాదు చేశారు న్యాయవాది రామారావు. మైనంపల్లి హనుమంత్ రావు, మైనంపల్లి వాణి, మైనంపల్లి రోహిత్ల పేర్లను తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మైనంపల్లి హనుమంతరావు అధికార దుర్వినియోగానికి పాల్పడి కోట్ల రూపాయల అవినీతి సొమ్ము కూడపెట్టారని ఆరోపించారు. ఆయన కుటుంబ సభ్యులకు కోట్ల రూపాయల విదేశీ కార్లు, అరబ్ గుర్రాలు, ఖరీదైన విలాస వస్తువులను బహుమతులుగా ఇచ్చాడని ఆరోపించారు న్యాయవాది. 2017 ఎన్నికల అఫిడవిట్లో తన ఆస్తి విలువ రూ. 3.50



కోట్లుగా, మైనంపల్లి వాణి ఆస్తి సుమారు రూ. 50 లక్షలుగా చూపించాడని.. కానీ వారు వినియోగించే విలసవంతమైన కార్ల విలువే రూ. 20 కోట్లుకు పైగా ఉంటుందని అన్నారు. 18 విదేశీ కార్లను అవినీతి సొమ్ముతో కొనుగోలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.కేవలం కార్లే కాదు, కోట్ల రూపాయల విలువ చేసే అరబ్ గుర్రాలు, విదేశీ పెంపుడు కుక్కలు, సొంత విమానాలు, విలాస వస్తువులు మైనంపల్లి రోహిత్ స్వంతం అని పేర్కొన్నారు. ఇక ఎలాంటి ప్రాక్టీస్ చెయ్యకుండానే రోహిత్ రెడ్డి 2020లో డాక్టర్ పట్టా పొందారని ఆరోపించారు న్యాయవాది రామారావు.ప్రజా ప్రతినిధి అయిన మైనంపల్లి హనుమంతరావు కుటుంబానికి చెందిన వేల కోట్ల ఆస్తులపై విచారణ చేపట్టాలని, ఆ దిశగా ఆదేశాలివ్వాలంటూ లోకాయుక్తాను కోరారు న్యాయవాది రామారావు. రోహిత్ తన తల్లి వాణితో కలిసి శివశక్తి రియల్టర్స్ ఎల్ఎల్పి ని 2021లో కేవలం రూ. 2 లక్షల పెట్టుబడితో స్థాపించారని, ఇంత తక్కువ పెట్టుబడితో వేల శాతం లాభాలు ఎలా గడించారని సందేహం వ్యక్తం చేశారు న్యాయవాది. ఆస్తులపై సీనియర్ న్యాయవాది ఇమ్మానేని రామారావు ఫిర్యాదుతో తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి రంగంలోకి దిగారు. మైనంపల్లి ప్రమాణ పత్రాల పై వివరణ కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నివేదిక కోరారు. ఈ మేరకు అధికారిక మెమో 9010/Elecs. D/A/20231 జారీ చేశారు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి. ఫిర్యాదులో పేర్కొన్న ఆధారాలను నిర్ధారణ చేసి నివేదిక సమర్పించాల్సిందిగా రిటర్నింగ్ ఆఫీసర్ను ఆదేశించారు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి.

## 22 వేల కోట్లకు చేరిన వరల్డ్ కప్ ఖర్చు

**జయభేరి, ముంబై, నవంబర్ 21 :**

భారత క్రికెట్ అభిమానుల గుండె బద్ధలైంది. అలా జరిగి ఉండకూడదని, అది కల అయితే బాగుండని ప్రతి ఇండియన్ క్రికెట్ ఫ్యాన్ కోరుకున్నాడు. వరల్డ్ కప్ క్రికెట్ 2023 టోర్నీ ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన రోహిత్ టీమ్ కప్పు అందుకునే చిట్టచివరి మెట్టుపై పట్టు తప్పి పడిపోయింది. వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో 6 వికెట్ల తేడాతో ఆసీస్ చేతిలో భారత్ ఓడింది. విరాట్ కోహ్లి 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డును అందుకున్నాడు.ఆట పరంగా మన దేశానికి ఇది గుండెకోతే అయినా, భారత ఆర్థిక వ్యవస్థకు మాత్రం చాలా ప్రయోజనాలు అందాయి. BOB ఎకనామిక్స్ రిపోర్ట్ ప్రకారం, మన దేశంలోని చాలా రంగాల్లో ఐసీసీ టోర్నీ దీపావళి వెలుగులు నింపింది. ఈ ఈవెంట్ కోసం ప్రపంచం నలుమూలల నుంచి క్రికెట్ జట్లు, అభిమానులు తరలి వచ్చారు. దీనివల్ల విమానయానం, రవాణా రంగాలకు బాగా డబ్బులు వచ్చాయి. హోటళ్లు, ఫుడ్ ఇండస్ట్రీ, డెలివరీ సర్వీసులతో కూడిన హాస్పిటాలిటీ



సెక్టార్ కూడా లాభపడింది. ఫుడ్ తింటూ ప్రపంచ కప్ మ్యాచ్లను ఆస్వాదించేందుకు, అభిమానులు చిరుతిళ్లు, కూల్డ్రింక్స్ను ఎక్కువగా కొన్నారు.వరల్డ్ కప్ క్రికెట్ టోర్నీలో, మొత్తం టిక్కెట్ల అమ్మకాలు రూ.1,600 2,200 కోట్ల వరకు ఉంటాయని BOB రిపోర్ట్లో ఉంది. టోర్నమెంట్లోని అన్ని మ్యాచ్ల్లో మొత్తం వీక్షకుల సంఖ్య టీవీ, OTT ప్లాట్ఫామ్స్ కలిపి గణనీయంగా పెరిగింది. గత వరల్డ్ కప్లోని వ్యూయర్షిప్ కంటే చాలా ఎక్కువగా ఉంటుందని BOB అంచనా వేసింది.

ఈ వ్యూయర్షిప్ను బట్టి, స్పాన్సర్షిప్/టీవీ హక్కులు దాదాపు రూ. 10,50012,000 కోట్లకు చేరుకోవచ్చని లెక్కగట్టింది. ఈ మెగా ఈవెంట్కు విదేశీ క్రికెట్ అభిమానులు కూడా తరలివచ్చారు. ఒక్కో మ్యాచ్కు సగటున 1,000 మంది ఫారిన్ టూరిస్టులు వచ్చారని ఊహించినా... ఇండియాలో వాళ్ల షాపింగ్, హోటల్, ఆహారం, ప్రయాణాల కోసం రూ.450600 కోట్లు ఖర్చు చేసి ఉండవచ్చు. మ్యాచ్లు చూడడానికి ఇండియా అభిమానులు చేసిన ప్రయాణాలు, వాహనాల కోసం ఇంధనం, హోటళ్లలో బస, ఫుడ్ వంటి వాటి కోసం రూ.300500 కోట్లు ఖర్చు చేసి ఉండొచ్చని అంచనా. ఇక, రెస్టారెంట్లు, కేఫ్లకు వెళ్లి మ్యాచ్లు చూసిన వాళ్లు అక్కడే తిన్నారు, తాగారు. ఇళ్లలోనే ఉండి మ్యాచ్లు చూసినవాళ్లు వివిధ యాప్ల ద్వారా ఫుడ్ ఆర్డర్లు పెట్టారు. ఇలా.. ఈవెంట్ మొత్తం టైమ్లో రూ. 4,000 5,000 కోట్లు ఖర్చు చేసి ఉండవచ్చు.ఈ లెక్కలన్నీ కలిపితే, ప్రపంచ కప్ మ్యాచ్ల కోసం ప్రజలు చేసిన మొత్తం వ్యయం రూ. 18,00022,000 కోట్ల రేంజ్లో ఉంటుందని BOB భావిస్తోంది. ఈ మొత్తం, మన దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన ప్రోత్సాహాన్ని అందిస్తుంది. ఇది మాత్రమే కాదు.. అమ్మకాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ డెలివరీపై GST ద్వారా భారత ఆర్థిక వ్యవస్థలోకి పన్ను వసూళ్లు పెరుగుతాయి. వివిధ రంగాల నుంచి వచ్చే జీఎస్టీ మొత్తాలతో కేంద్ర ప్రభుత్వ ఖజానా మరింతగా నిండుతుంది. అయితే, ఇవన్నీ అంచనాలు మాత్రమే. ఖచ్చితమైన లెక్కలు అతి త్వరలోనే తెలిసే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ లో చేరిన గీత కార్మికులు

**జయభేరి, కమాన్ పూర్**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని పలువురు గీత కార్మికులు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో మల్యాల నారాయణ రంగు శ్రీనివాస్ గర్రెపల్లి కొమురయ్య బత్తిని శ్రీనివాస్ మడ్డి శ్రీనివాస్ వేగులపు గట్టయ్య పొన్నం భూమయ్య తాళ్ల వెంకటస్వామి బొంగోని తిరుపతి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా శ్రీధర్ బాబు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు సయ్యద్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు సయీద్ అన్వర్ రంగు సత్యనారాయణ గౌడ్ నగునూరి నరసయ్య లల్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయంలోనే హైదరాబాద్ అభివృద్ధి

**జయభేరి, హైదరాబాద్**

సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో నగరం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. గోల్నాక డివిజన్లోని తులసి రామ్ నగర్ లంక, లక్ష్మీ నగర్ తదితర ప్రాంతాలలో కాలేరు వెంకటేష్ తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు తనకు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. పూలు చల్లి, హారతులు పట్టి స్వాగతిస్తున్నారని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు.

## ఎన్నికల వేళ రాష్ట్రంలో కలకలం సృష్టిస్తున్న ఐటీ దాడులు

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 21**

ఎన్నికల వేళ రాష్ట్రంలో ఐటీ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. ఇప్పటికే పలువురు అభ్యర్థుల ఇండ్లు, కార్యాలయాలు, పరిశ్రమల్లో సోదాలు నిర్వహించిన అధికారులు.. తాజాగా చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వివేక్ ఇండ్లు, ఆఫీసులపై దాడులు చేశారు. హైదరాబాద్లోని సోమాజిగూడ, బంజారాహిల్స్, మంచిర్యాలలో సోదాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కూడా సోదాలు చేస్తున్నారు. ఆసిఫాబాద్, కాగజ్నగర్లోని పలువురు వ్యాపారవేత్తలు, కాంట్రాక్టర్ల ఇండ్లలో తనిఖీలు చేస్తున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త రఫిక్ జీవానీ ఇంటిపై కూడా దాడి చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి అజ్మీర శ్యాం నాయక్ ఫిర్యాదు మేరకు రఫిక్ ఇంట్లో సోదాలు చేస్తున్నట్లు సమాచారం.కాగా, సోమాజీగూడలోని మాజీ ఎంపీ వివేక్ ఇంట్లో ఐటీ, ఈడీ సోదాలు ముగిశాయి. ఉదయం 5 గంటల నుంచి ఆయన ఇంట్లో రెండు సంస్థలకు చెందిన అధికారులు తనిఖీలు నిర్వహించారు. రెండు రోజుల క్రితం బ్యాంకు ఖాతాలో నగదు బదిలీకి సంబంధించిన పత్రాలను పరిశీలించారు.

## ఆర్టీసీ డ్రైవర్ ను చితకబాదిన స్థానికులు

**జయభేరి, నెల్లూరు**

నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం వాసిలి వద్ద ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ పై స్థానికులు దాడి చేసారు. బస్సు నిండుగా ప్రయాణికులు ఉండగా మరి కొంతమంది ఎక్కందుకు యత్నం చేసారు. ఈ నేపథ్యంలో బస్సు కదులుతుండగా ఓ విద్యార్థిని కింద పడిపోయింది. దాంతో స్థానికులు ఆగ్రహంతో బస్సుని అడ్డుకొని డ్రైవర్ ఫిరోజ్ ను చితకబాదారు. ఆర్టీసీ డిఎం కరీమున్నీసా పోలీసులకు ఫిర్యాదు చేసారు.

## జిల్లాలో విస్తృత వాహనాల తనిఖీలు

**జయభేరి, మెదక్**

జిల్లా ఎస్.పి.పి.రోహిణి ప్రియదర్శిని ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ లో భాగంగా మంగళవారం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి కాళ్ళకల్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేయగా ఆధారాలు లేని డబ్బు రూ. 25,00,000 సీజ్ చేసి ఐటి శాఖకు అప్పగించారు. అలాగే నిజాంపేట్ పోలీస్ స్టేషన్ పరిధి కల్వకుంట గ్రామంలోని రంగా రమేశ్ వద్ద అక్రమ మద్యం 5.2 లీటర్లు వాటి విలువ రూ. 5700 సీజ్ చేసి కేసు నమోదు చేసారు.

## కాంగ్రెస్ శ్రేణుల అందోళన

**జయభేరి, ములుగు**

ములుగు ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం ముందు కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. .ఎన్నికల బ్యాలెట్ పేపర్, ఈవియం మిషన్లలో అభ్యర్థి ఫోటో చిన్నగా రావడంతో పట్ల అభ్యంతరం వ్యక్తం చేసారు. ,కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క ఫోటోను గుర్తుపట్టకుండా ప్రింట్ చేశారని నిరసనకు దిగారు. ఎన్నికల బ్యాలెట్ పేపర్, ఈవియం మిషన్లలో అభ్యర్థి ఫోటో చిన్నగా రావడం పట్ల వారు అభ్యంతర వ్యక్తం చేసారు.నామినేషన్ టైంలో ఇచ్చిన ఫోటో సైజ్ తగ్గించి ఈవీఎం మిషన్ లో ముద్రించారని ఆరోపణ చేశారు.

## రన్వేపై అదుపుతప్పి సముద్రంలోకి దూసుకెళ్లిన విమానం

**జయభేరి, న్యూ డిల్లీ నవంబర్ 21**

అమెరికా నావికాదళానికి చెందిన ఓ భారీ విమానం రన్వేపై అదుపుతప్పి సముద్రంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటన హవాయిలోని మెరైన్ కోర్ బేస్లో చోటు చేసుకుంది. సముద్రంలో బోటింగ్ చేస్తున్న వారు వెంటనే అప్రమత్తమై సహాయం చేయడంతో విమానంలోని సిబ్బంది ప్రాణాలతో బయటపడ్డారు.సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో అమెరికా నౌకాదళానికి చెందిన పీ8ఏ పొసెడాన్ విమానం రన్వేపై అదుపుతప్పి హవాయి సముద్రంలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో సముద్రంలో బోటింగ్ చేస్తున్న వారు విమానాన్ని చూసి ఒక్కసారిగా షాక్ అయ్యారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. విమానంలోని సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. విజిబిలిటీ తక్కువగా ఉండటం కారణంగానే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

## దర్గా లో ఘర్షణ

**జయభేరి, నెల్లూరు**

నెల్లూరు జిల్లా ఏఎస్ పేటలోని రహమతాబాద్ దర్గాలో అర్ధరాత్రి హైదరాబాద్ కు చెందిన యువకులు కొందరు వీరంగం సృష్టించారు. దర్గా ఆవరణలో మహిళలు ఉన్న చోట కొందరు హైదరాబాదుకు చెందిన యువకులు నిలబడి ఉండగా వారిని పక్కకు వెళ్లాలని దర్గా సిబ్బంది సూచించారు. వారు పక్కకు వెళ్లకుండా దర్గా సిబ్బందిపై వాదనకు దిగారు వివాదం చెలరేగింది. దీంతో అక్కడే ఉన్న దర్గా ఈవో మొహమ్మద్ హుస్సేన్ కలగజేసుకోవడంతో అతనిపైన ఆ యువకులు తిరగబడ్డారు.ఆ గొడవ కాస్త పెద్ద అవడంతో ఏకంగా ఈఓ మహమ్మద్ హుస్సేన్ తో పాటు పలువురి సిబ్బందిపై దాడి చేశారు.ఈఓ ఫిర్యాదుతో యువకులను అదుపులకు తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. యువకుల దాడిలో గాయపడిన వారిలో ముగ్గురు దర్గా సెక్యూరిటీ గార్డులు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# సైంధవ్ నా మనసుకు దగ్గరైన సినిమా

'ప్రతి రోజు పాజిటివ్‌గా ఆలోచించడం అలవరచుకోండి. జీవితం చిన్నది. ప్రతి క్షణాన్నీ ఆస్వాదిస్తూ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రయత్నించండి' అని విక్టరీ వెంకటేశ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'సైంధవ్'. తమిళనటుడు ఆర్య, బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ, రుహానీ శర్మ, శ్రద్ధా శ్రీనాథ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి శైలేశ్ కొలను దర్శకుడు. వెంకట్ బోయినపల్లి నిర్మాత. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది. ఈ చిత్రంలోని 'రాంగ్ యూసేజ్' అంటూ సాగే పాటను హైదరాబాద్ సీఎంఆర్ కాలేజీలోని విద్యార్థుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ విద్యార్థులతో ముచ్చటించారు. '37 ఏండ్ల సినీ ప్రయాణం నాది. నా మొదటి సినిమాను మీ పేరెంట్స్ చూసుంటారు. అప్పుడు వాళ్లకు నా సినిమాలు నచ్చాయి. ఇప్పుడు మీకు కూడా నా సినిమాలు నచ్చడం ఆనందంగా ఉంది. 'సైంధవ్' నా 75వ సినిమా. నా మనసుకు దగ్గరైన సినిమా. నిర్మాత గ్రాండ్‌గా నిర్మించారు. దర్శకుడు శైలేష్ అద్భుతంగా తెరకెక్కించాడు. ఇదొక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్. తప్పకుండా అందరికీ నచ్చుతుంది. ఈ రోజు 'రాంగ్ యూసేజ్..' సాంగ్‌ని విడుదల చేస్తున్నాం. సెల్‌ఫోన్‌నీ, డబ్బునీ ప్రేమిస్తూ మనకు మనం దూరమవుతున్నామని చెప్పే పాట ఇది. చంద్రబోస్ అర్థవంతంగా ఈ పాట రాశారు. సంతోశ్ నారాయణన్ స్వరపరిచిన ఈ పాటను నకాష్ అజీజ్ ఆలపించారు. మీరందరూ కచ్చితంగా వినాల్సిన పాట' అని చెప్పారు వెంకటేశ్. ఇంకా చిత్ర యూనిట్ సభ్యులందరూ మాట్లాడారు.





# 'హాయ్ నాన్న' ట్రైలర్ విడుదల

నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్టైన్మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్ గా రూపొందిన ఈ చిత్రం ద్వారా శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పాన్ఇండియా స్థాయిలో తెరకెక్కిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా కీలక పాత్రలో కనిపించనుంది. మేకర్స్ ఈరోజు ఈ సినిమా ట్రైలర్కి సంబంధించిన అప్డేట్ని అందించారు. నవంబర్ 24న లాంచ్ చేయనున్నారు. ట్రైలర్ పోస్టర్ లో లీడ్ పెయిర్ నాని, మృణాల్ ఠాకూర్ అద్భుతమైన కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు. టీజర్, పాటలు ప్రామిస్ చేసినట్లుగా హాయ్ నాన్న ఎమోషన్స్ తో కూడిన రోలర్కోస్టర్ రైడ్గా ఉండబోతోంది. మోహన్ చెరుకూరి (CVM), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మించిన ఈ చిత్రానికి హేషమ్ అబ్దుల్ వహాబ్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. చిత్రానికి సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎడిటర్గా ప్రవీణ్ ఆంథోని, ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా గా పని చేస్తున్నారు. సతీష్ ఈవీవీ ఎగ్జిక్యూటివ్ నిర్మాత. 'హాయ్ నాన్నా' డిసెంబర్ 7న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది. తారాగణం: నాని, మృణాల్ ఠాకూర్, బేబీ కియారా ఖన్నా

# ఆయన నవ్వుతూ అందర్నీ నవ్విస్తుంటారు..

మామూలుగానే అందగత్తె. దానికితోడు కళ్లు మిరుమిట్లు గొలిపే వస్త్రధారణ. ఆ అందానికి ఆ జిగేలు తోడైతే.. ఏంటి? ఇదేదో షాపింగ్‌మాల్ యాడ్‌కి సంబంధించిన స్క్రిప్ట్ అనుకుంటున్నారా?.. మీనాక్షి చౌదరి ఇన్‌స్టాలోకెళ్లి ఆమె స్టిల్స్ చూస్తే ఇలాంటి ఎక్స్‌ప్రెషన్సే వస్తాయి. కళ్లు తిప్పుకోలేం. పాత సినిమాల్లో హీరోయిన్‌లా కొన్ని కొన్ని స్టిల్స్‌లో నిండుగా చీరకట్టుకున్న మీనాక్షి చౌదరిని చూస్తే గుండె బరువెక్కక మానదు. చేసింది తక్కువ సినిమాలే అయినా ఎక్కువమంది హృదయాలను కొల్లగొట్టేసింది మీనాక్షి. సంక్రాంతికి రానున్న 'గుంటూరుకారం'తో ఈ ముద్దుగుమ్మ స్టార్‌హీరోయిన్‌గా అవతరించడం ఖాయమని పలువురు బలంగా నమ్ముతున్నారు. తన ఇన్‌స్టాలో ఫ్యాన్స్‌తో సరదాగా చిట్‌చాట్ చేసిందీ అందాల భామ. మీకు చీరంటే ఇష్టమా? అనడిగితే 'నాకు తెలిసి.. స్త్రీ అందాన్ని చీర ఆవిష్కరించినట్టు ఏ డ్రెస్సూ ఆవిష్కరించదు. నా ఆల్‌టైమ్ ఫేవరెట్ శారీ..' అంటూ బదులిచ్చింది మీనాక్షి. మహేశ్‌బాబుతో సినిమా చేస్తున్నారుకదా.. ఎలావుంది ఎక్స్‌పీరియన్స్ అనంటే ' ఆయన చాలా కూల్. సందర్భోచితంగా నవ్వించడంతో దిట్ట. అంతపెద్ద సూపర్‌స్టార్ అయ్యుండి కూడా డౌన్ టు ఎర్త్ పర్సన్. నవ్వుతూ ఉంటారు.. అందర్నీ నవ్విస్తూ ఉంటారు. 'గుంటూరుకారం'లో ఆయనతో నాకు డ్యూయెట్లు కూడా ఉన్నాయి. ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా చేస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి.



# 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో..

'డీజే టిల్లు' చిత్రంతో యువతరానికి బాగా చేరువయ్యారు సిద్ధు జొన్నలగడ్డ. ఇప్పుడా చిత్రానికి సీక్వెల్‌గా 'టిల్లు స్వేర్' తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఆయన తాజా చిత్రానికి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించబోతున్నారు. శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించనున్నారు. డిసెంబర్ మొదటి వారంలో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్లనుంది. కుటుంబ భావోద్వేగాలు, వినోదం కలబోసి తనదైన శైలి కథాంశంతో దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని..సిద్ధు జొన్నలగడ్డ పాత్ర గత చిత్రాలకు పూర్తి భిన్నంగా ఉంటుందని చెబుతున్నారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.



# థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో 'ప్లాంట్ మ్యాన్'

చంద్రశేఖర్, సోనాలి పాణిగ్రాహి జంటగా నటిస్తున్న చిత్రం 'ప్లాంట్ మ్యాన్'. కె.సంతోష్‌బాబు దర్శకుడు. పన్నా రాయల్ నిర్మాత. డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా ట్రైలర్‌ను ఇటీవల విడుదల చేశారు. ఆద్యంతం హాస్యప్రధానంగా ట్రైలర్ ఆకట్టుకుంది. దర్శకుడు మాట్లాడుతూ 'ఫుల్‌లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్ ఇది. ఫ్యామిలీ మొత్తం కలిసి చూసే విధంగా ఉంటుంది. ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని కొత్త ఎలిమెంట్‌తో తెరకెక్కించాం. అందుకే 'ప్లాంట్ మ్యాన్' అనే టైటిల్ పెట్టాం. ఈ సినిమా కాన్సెప్ట్ వినోదాన్ని పంచడంతో పాటు ప్రేక్షకులను థ్రిల్‌కు గురిచేస్తుంది' అన్నారు. అశోక్ వర్ధన్, యాదం రాజు, అప్పారావు, బేబీ ప్రేక్షిత, అక్కం బాలరాజు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పి.ఎస్. మణికర్ణన్, సంగీతం: ఆనంద బాలాజీ, నిర్మాత, దర్శకత్వ పర్యవేక్షణ,: పన్నా రాయల్.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.

Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com